# 'మియాట్'లో హెచ్‌పీబీ కేంద్రం



సమావేశంలో ఆసుపత్రి ప్రతినిధులు, ఎన్.రామ్ తదితరులు

**చెన్నై, న్యూస్‌టుడే:** మియాట్ ఆసుపత్రిలో శనివారం 'హెపటో-పాన్‌క్రియాటికో-బిలియరి (హెచ్‌పీబీ)' శస్త్రచికిత్స మార్పిడి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కస్తూరి అండ్ సన్స్ లిమిటెడ్ (హిందూ ఆంగ్ల దినపత్రిక) ఛైర్మన్ ఎన్. రామ్, ఆసుపత్రి ఎండీ మోహన్‌దాస్, ఛైర్మన్ మల్లికామోహన్‌దాస్, జేఎండీ డాక్టర్ పృథ్వీ, హెచ్‌పీబీ విభాగ సంచాలకులు ప్రొఫెసర్ సురేంద్రన్ తదితరులు ప్రసంగించారు. కాలేయం, పిత్తాశయం, పిత్తంవాహికలు మానవ శరీరంలో జీర్ణాశయపరంగా కీలకమైనవని తెలిపారు. అధికంగా మద్యం తాగడం వల్ల, హెపటైటిస్ బీ, సీ అంటువ్యాధులు సోకటం వల్ల కాలేయ సంబంధిత వ్యాధులు వచ్చి పెను సమస్యలు ఏర్పడతాయని వివరించారు. పరిస్థితి తీవ్రంగా మారితే లివర్ క్యాన్సర్ వంటి క్లిష్టమైన పరిస్థితులు తప్పవని పేర్కొన్నారు. కాలేయ సంబంధిత ఇబ్బందులను చక్కదిద్దడానికి అత్యాధునిక వైద్య పరిజ్ఞానంతో హెచ్‌పీబీ కేంద్రాన్ని అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు.